# ఆది నుంచి గులాబీయే

మెట్‌పల్లి, డిసెంబర్ 3: కోరుట్ల నియోజకవర్గం బీఆర్ఎస్‌కు కంచుకోటగా నిలుస్తున్నది. పునర్విభజనలో భాగంగా 2009లో ఏర్పడిన నియోజకవర్గానికి ఐదో సారి జరిగిన ఎన్నికల్లోనూ బీఆర్ఎస్సే విజయకేతనం ఎగరవేసింది. ఇక్కడి నుంచి 2009, 2010 (ఉప ఎన్నిక), 2014, 2018 ఎన్నికల్లో కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బీఆర్ఎస్ తరపున వరుసగా నాలుగు సార్లు విజయం సాధించారు. తాజాగా ఆయన కొడుకు, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఐదుసార్లు బీఆర్ఎస్ జెండాను ఎగురవేయడం విశేషం. నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమం నాటి నుంచి బలమైన క్యాడర్ పట్టణ, గ్రామీణ స్థాయిలో ఏర్పడింది. మున్సిపాలిటీ నుంచి మొదలుకొని గ్రామ సర్పంచ్ దాకా, అలాగే జిల్లా, మండల ప్రాదేశిక నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సంఖ్య ఎక్కువ. ప్రతి ఎన్నికల్లోనూ అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్‌దే పై చేయిగా నిలుస్తూ వస్తున్నది. అందుకు స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రత్యేక చొరవ తీసుకుని పట్టణం నుంచి పల్లెల దాకా పటిష్టమైన క్యాడర్‌ను ఏర్పరుచుకున్నారు. అలాగే నిత్యం ఆయన ప్రజలకు అందుబాటులో ఉండడం, ప్రజా సంక్షేమం, నియోజకవర్గం అభివృద్ధియే లక్ష్యంగా పనిచేయడం, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలు చేయడం వల్ల అటు పార్టీ పటిష్టం కావడం, ఇటు తన కంటూ నియోజకవర్గంలో ప్రత్యేకతను ఏర్పరచుకోవడం జరిగింది. ఈ క్రమంలో తాజాగా ఎన్నికల్లో తన కొడుకు డాక్టర్ సంజయ్ గెలుపునకు ఈ అంశాలు ఎంతో దోహదపడిందని చెప్పవచ్చు. నియోజకవర్గంలో పరంపరగా కొనసాగుతున్న వరుస విజయాలతో గులాబీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

- బీఆర్ఎస్‌కు కంచుకోటగా కోరుట్ల
- నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విద్యాసాగర్‌రావు
- తాజా ఎన్నికల్లో తనయుడు డాక్టర్ సంజయ్

# రామన్న వెంటే..

## సిరిసిల్ల ప్రజలు



### ఐదోసారి ఎమ్మెల్యేగా గెలుపు



బద్దెనపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఓట్లను లెక్కిస్తున్న ఎన్నికల పరిశీలకులు, అధికారులు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠకు తెరపడింది. ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో సిరిసిల్ల అభ్యర్థిగా కేటీఆర్ విజయకేతనం ఎగురవేశారు. అభివృద్ధి ప్రదాత రామన్న వెన్నంటే ఉంటామంటూ సిరిసిల్ల ప్రజలు మరోసారి రుజువు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినప్పటికీ, కేటీఆర్‌ను తమ ఎమ్మెల్యేగా గెలిపించుకొని కృతజ్ఞతను చాటారు. 2009 నుంచి వరుసగా సిరిసిల్ల ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చిన ఆయనకే, ఐదోసారి నియోజకవర్గ ప్రజలు పట్టంకట్టారు. నేతన్నల బతుకు చిత్రాన్ని మార్చినందుకు నేత కుటుంబాలు సైతం రామన్నకే జై కొట్టారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య త్రిముఖ పోటీలో బీఆర్ఎస్ అభ్యర్థి కేటీఆర్ విజయం సాధించారు. రెండో స్థానంలో కాంగ్రెస్, బీజేపీకి మూడో స్థానం లభించింది. ఆదివారం తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహంలో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ నిర్వహించారు.

### ప్రతి రౌండ్‌లోనూ రామన్నకే మెజార్టీ

సిరిసిల్ల నియోజకవర్గంలో మొత్తం 14టేబుళ్లు, 21 రౌండ్లు లెక్కించారు. ప్రతి రౌండ్‌లో కేటీఆర్‌కు ఓటర్లు మెజార్టీ ఇచ్చారు. కేటీఆర్‌కు 88,761 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డికి 58,916, బీజేపీ అభ్యర్థి రాణీరుద్రమరెడ్డికి 29,710ఓట్లు వచ్చాయి. 29,687ఓట్ల మెజార్టీతో రామన్న గెలుపొందారు. మొదటి రౌండ్‌లో బీఆర్ఎస్ 3,206, కాంగ్రెస్ 3,002, బీజేపీ 449, 2వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,547, కాంగ్రెస్ 2,190, బీజేపీ 1,285, 3వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,446, కాంగ్రెస్ 2,386, బీజేపీ 1,029, 4వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,026, కాంగ్రెస్ 2,898, బీజేపీ 847, 5వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4105, కాంగ్రెస్ 2,525, బీజేపీ 1149, 6వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,861, కాంగ్రెస్ 2,666, బీజేపీ 791, 7వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,457. కాంగ్రెస్ 3,020, బీజేపీ 736, 8వ రౌండ్‌లో బీఆర్ఎస్ 5,382, కాంగ్రెస్ 2,877, బీజేపీ 1,211, 9వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,765, కాంగ్రెస్ 2,061, బీజేపీ 857, 10వ రౌండ్‌లో 6,216, కాంగ్రెస్ 2,081, బీజేపీ 1,204, 11వ రౌండ్ బీఆర్ఎస్ 6,076, కాంగ్రెస్ 2,308, బీజేపీ 1,149, 12వ రౌండ్‌లో బీఆర్ఎస్ 6,526, కాంగ్రెస్ 2,303, బీజేపీ 1,003, 13వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,388, కాంగ్రెస్ 2,665, బీజేపీ 656, 14వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,455, కాంగ్రెస్ 3,281, బీజేపీ 552, 15వ రౌండ్‌లో 4,315, కాంగ్రెస్ 3,588, బీజేపీ 720, 16వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,558, కాంగ్రెస్ 3,944, బీజేపీ 932, 17వ రౌండ్‌లో 4,522, కాంగ్రెస్ 3,500, బీజేపీ 1,089, 18వ రౌండ్‌లో 3,574, కాంగ్రెస్ 4,124, బీజేపీ 913, 19వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,072, కాంగ్రెస్ 3,385, బీజేపీ 954, 20వ రౌండ్ బీఆర్ఎస్ 3,964, కాంగ్రెస్ 3,595, బీజేపీ 493, 21వ రౌండ్‌లో బీఆర్ఎస్ 1,300, కాంగ్రెస్ 1,517, బీజేపీ 165 ఓట్లు వచ్చాయి.

### కేటీఆర్ గెలుపుపై సంబురాలు

సిరిసిల్ల శాసన సభ్యుడిగా కేటీఆర్ ఎన్నిక కాగా, ఆయన తరపున పార్టీ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, చీటి నర్సింగరావు, మండల శాఖ అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, కుంబాల మల్లారెడ్డికి రిటర్నింగ్ అధికారి ఆనంద్‌కుమార్ కౌంటింగ్ హాల్‌లో ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ఐదోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కేటీఆర్ గెలుపొందడంపై పార్టీ కార్యకర్తలు సంబురాలు జరుపుకొన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, చీటి నర్సింగరావు ఆధ్వర్యంలో నేతలు అంబేద్కర్ చౌరస్తాలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, తంగళ్లపల్లి మండలాల్లో నాయకులు సంబురాల్లో పాల్గొన్నారు.



బద్దెనపల్లిలోని గురుకుల పాఠశాలలో ఓట్లను లెక్కిస్తున్న ఎన్నికల పరిశీలకులు, అధికారులు



ఆలయంలో పూజలు చేస్తున్న సంజయ్, విద్యాసాగర్‌రావు

## రౌండ్ రౌండ్‌కూ ఆధిక్యం

### కోరుట్లలో 10,305 మెజార్టీ

మెట్‌పల్లి, డిసెంబర్ 3: కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సంజయ్ ఘన విజయం సాధించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఓట్ల లెక్కింపును 14 టేబుళ్లు, 19 రౌండ్లలో లెక్కించారు. మొదటి నుంచి 19 రౌండ్లకు సంబంధించి 13వ రౌండ్ మినహా మిగతా రౌండ్లన్నింటిలోనూ డాక్టర్ సంజయ్‌కు ఆధిక్యం వచ్చింది. తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌పై 10,305 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. డాక్టర్ సంజయ్‌కు 72,115 ఓట్లతో విజేతగా నిలువగా ధర్మపురి అర్వింద్ 61,810తో రెండో స్థానంలో, కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు 39,647 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. మొదటి రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,612, బీజేపీకి 3,444, రెండో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,752, బీజేపీకి 2,724, మూడో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,675, బీజేపీకి 3,015, నాల్గో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,744, బీజేపీకి 2,429, ఐదో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,411, బీజేపీకి 2,463, ఆరో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,648, బీజేపీకి 2,272, ఏడో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 2,827, బీజేపీకి 2,097, ఎనిమిదో రౌండ్‌లో 3,267, బీజేపీకి 3,428, తొమ్మిదో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,980, బీజేపీకి 3,521, పదో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4,167, బీజేపీకి 2,918, పదకొండో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4,459, బీజేపీకి 5,051, పన్నెండో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4,485, బీజేపీకి 3,815, పదమూడో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,833, బీజేపీకి 4,293, 14వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 5,341, బీజేపీకి 2,677, 15వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4,769, బీజేపీకి 4,471, 16వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4,511, బీజేపీకి 4,896, 17వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,300, బీజేపీకి 2,944, 18వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,043, బీజేపీకి 2,783, 19 (చివరి) రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 1,922, బీజేపీకి 1,851 ఓట్లు పోలైనవి. 13వ రౌండ్‌లో మినహా మిగతా ఏ రౌండ్‌లోనూ బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు.

### ఆలయాల్లో డాక్టర్ సంజయ్ పూజలు

మారుతీనగర్, డిసెంబర్ 03: శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల గెలుపొందారు. ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఫలితాల్లో జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల మీదుగా సంజయ్ గెలుపు పత్రాలను స్వీకరించి మెట్‌పల్లి పట్టణంలోని పంచముఖ అయ్యప్ప ఆలయంలో ఆయన తండ్రి, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో పాటు వివిధ సంఘాల నాయకులు వారిని శాలువా, పూలమాలతో సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, బీఆర్ఎస్ శ్రేణులు డాక్టర్ సంజయ్‌కు ఘన స్వాగతం పలికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తన గెలుపునకు కృషి చేసిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ కుల సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్

వేములవాడ, డిసెంబర్ 3: వేములవాడ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థి ఆది శ్రీనివాస్ విజయం సాధించారు. నవంబర్ 30న పోలింగ్ జరుగగా, ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఆది శ్రీనివాస్ 71,451 ఓట్లు సాధించారు. తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుపై 14,581 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 2009 నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ ఇప్పటికి నాలుగుసార్లు వరుస పరాజయాలను మూటగట్టుకున్న ఆది శ్రీనివాస్, పట్టువదలని విక్రమార్కుడి లాగా ఐదోసారి ప్రయత్నించి ఎట్టకేలకు తన కలను సాకారం చేసుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,22,251 ఓట్లకు గానూ 1,74,145 ఓట్లు పోల్ అయ్యాయి. ఆది శ్రీనివాస్‌కు 71,451 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు 56,870ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి చెన్నమనేని వికాస్ 29,710 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలువగా, బీఎస్పీ అభ్యర్థి గోలి మోహన్‌కు 4,649 ఓట్లు లభించాయి. బీఎస్పీ అభ్యర్థి గోలి మోహన్‌తోపా టు మిగతా అభ్యర్థులెవరూ డిపాజిట్ దక్కించుకోలేకపోయారు.

### రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, డిసెంబర్ 3: శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారిని శనివారం వేములవాడ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో రాజన్నకు కోడెమొక్కు తీర్చు కున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆయనను ఆశీర్వ దించగా, ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి ప్రసాదం అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు .